# విద్య, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం (కలెక్టరేట్), మే 23, ప్రజాజ్యోతి:** జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం వయోవృద్ధుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరం నందు నిర్వహిం చడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నపిల్లలకు విద్య ముఖ్యమని,డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్,స్పెషల్ ఎడ్యుకేషన్, ఐ.ఈ.డి.స్కూల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 24 | మే | 2025 ◆ పేజీలు : 5

## సింగరేణిలో పైరవి మూటలకు చెక్

- ఆ వైపుగా అడుగులు వేస్తున్న యాజమాన్యం
- యాజమాన్య చర్యలతో హడలిపోతున్న పైరవి ముఠాలు
- అవినీతికి అడ్డాగా మారిన సెంట్రల్, మెయిన్ వర్క్ షాప్
- సంస్థలోని కొన్ని విభాగాలపై ప్రత్యేక నజర్..
- అనుమానాస్పద ఉద్యోగుల పైన ప్రత్యేక దృష్టి..
- సంస్థ వ్యాప్తంగా పర్యటించిన ప్రజాజ్యోతి ప్రతినిధులు
- బయట వ్యక్తులు కూడా కీలకంగా వ్యవహరిస్తున్నట్టు స్పష్టత..
- ఈ భూతాన్ని వదిలించాలంటే సింగరేణి మరింతగా శ్రమించాల్సిందే..




# పైరవిదారుల... వెన్నులో వణుకు

2 లో..

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

మెడికల్ బోర్డు, బదిలీలు, డిప్యూటేషన్ చేయిస్తామంటూ అవతారం ఎత్తిన వారి పట్ల సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుతో పైరవీకారుల వెన్నులో వణుకు పుడుతోంది. కల్లబొల్లి మాటలతో ఇటు కార్మికులను, అటు స్థానిక నిరుద్యోగులని ఈ ముఠా నయవంచనకు గురి చేస్తున్న తీరును చూసి రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ సిఎండి ఈ అంశంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో సింగరేణి సంస్థ కీర్తిని తమ లాభాల కోసం దుర్వినియోగం చేయాలని చూసిన పైరవీ ముఠాలకు చుక్కలు చూపించే పరిస్థితులకు రంగం సిద్ధమవుతోంది. సంస్థలో ఎలాంటి పనికైనా లాబీయింగ్ చేసేందుకు తామే వాహకులమంటూ కార్మికులను మోసం చేస్తున్న కొందరు వ్యక్తులపై సింగరేణి యాజమాన్యం ఇటీవల కీలకంగా స్పందించడంతో పైరవీకారులకు గడ్డుకాలం మొదలైంది.

## అన్నపురెడ్డిపల్లి మండలంలో

# ఎమ్మెల్యే జారె పర్యటన...

**అన్నపురెడ్డిపల్లి, మే 23, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం గల అన్నపురెడ్డిపల్లి, భీమునిగూడెం, ఎర్రగుంట, మర్రిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆది నారాయణ పాల్గొని లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం గుంపెన సొసైటీ లో 50 శాతం రాయితీతో జనుము జిలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మర్రిగూడెం గ్రామంలో మద్ది కుమార స్వామి (లేటు), సుజాత దంపతుల కుమారుడు మధు–లక్ష్మీస్వాతిల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.









# ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం( కలెక్టరేట్), మే 23,ప్రజా జ్యోతి:** ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలని, వారు పాఠశాల నాయకులుగా ఉపాధ్యాయులకు అకాడమిక్ మార్గదర్శకత్వం వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ నాణ్యమైన విద్యను పిల్లలకి అందించడంలో నిజమైన నాయకులుగా ఎదగాలని సూచించారు.కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మనసుపెట్టి పనిచేస్తే సాధించలేని కార్యం ఏది ఉండదని,పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను

మిగతా 2 లో...

## విద్య, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం...

(మొదటి పేజీ తరువాయి... )

జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులు శ్రద్ధ వహించి దివ్యాంగ పిల్లలను గుర్తించి పాఠశాలకు పంపే విధంగా తమ చర్యలు తీసుకోగలరని తెలిపారు. ఆర్.బి.కే.ఎస్.వాహనం ద్వారా చెక్ అప్స్, హోం విజిట్స్, ఎడ్యుకేషన్, భవిత స్కూల్స్ ద్వారా అలవెన్సులు, స్కాలర్షిప్లు మంజూరు చేస్తారని, వాటిని కచ్చితంగా అమలు చేసేటట్లు చూస్తామని,అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, బ్యాక్లాగ్ వేకెన్సీస్ నింపుటకు చర్యలు తీసుకుంటామని, యూ.డి.ఐ.డి.కార్డులు మంజూరు చేయుటకు, సదరు సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని,జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు పనులు కల్పిస్తామని, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు నందు ర్యాంపులు లేని చోట ర్యాంపులు ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా అంత్యోదయ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్లను నియమిస్తామని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వంటి ఇన్సూరెన్స్ స్కీమ్స్ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.జిల్లా వయోవృద్ధుల కొరకు ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని,జిల్లాలోని అన్ని మండలాలలో ఆయుర్వేదిక్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని,వయోవృద్ధులకు సహాయ సహాయ ఉపకరణములు కొరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణలు సంక్షేమ చట్టం ద్వారా వయో వృద్ధులకు రక్షణ కల్పిస్తామని,మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోహిత్ రాజ్ జిల్లా ఎస్పీ, వేణుగోపాల్ అడిషనల్ కలెక్టర్, డి.అనసూర్య ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్,ఎస్.జయలక్ష్మి అడిషనల్ డిఎంహెచ్ఓ,సిహెచ్ రాజేష్ మెప్మా పీడి,జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీ రామ్,జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి,ఈ.ఇందిరా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్,కే. సంజీవరావు జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్,డి మధు ఆర్డిఓ కొత్తగూడెం,డి. దామోదర్ రావు ఆర్డీవో భద్రాచలం,ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఆర్ ఉపేందర్,జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, సిడిపివోలు,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగానికి మూల స్తంభాలు...




(మొదటి పేజీ తరువాయి... )

అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు.అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత,రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి,రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పైరవిదారుల వెన్నులో వణుకు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 23, (ప్రజాజ్యోతి):** మెడికల్ బోర్డు, బదిలీలు, డిప్యూటేషన్ చేయిస్తామంటూ అవతారం ఎత్తిన వారి పట్ల సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుతో పైరవీకారుల వెన్నులో వణుకు పుడుతోంది. కల్లబొల్లి మాటలతో ఇటు కార్మికులను, అటు స్థానిక నిరుద్యోగులని ఈ ముఠా నయవంచనకు గురి చేస్తున్న తీరును చూసి రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ సిఎండి ఈ అంశంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో సింగరేణి సంస్థ కీర్తిని తమ లాభాల కోసం దుర్వినియోగం చేయాలని చూసిన పైరవీ ముఠాలకు చుక్కలు చూపించే పరిస్థితులకు రంగం సిద్ధమవుతోంది. సంస్థలో ఎలాంటి పనికైనా లాబీయింగ్ చేసేందుకు తామే వాహకులమంటూ కార్మికులను మోసం చేస్తున్న కొందరు వ్యక్తులపై సింగరేణి యాజమాన్యం ఇటీవల కీలకంగా స్పందించడంతో పైరవీకారులకు గడ్డుకాలం మొదలైంది. అయితే ఇందులో పర్సనల్, ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ అధికారులతో పాటు సెంట్రల్, మెయిన్ వర్క్ షాప్, ఆసుపత్రి సిబ్బంది ఉద్యోగుల వాటా ఎంత అన్నది పూర్తిస్థాయిలో తేటతెల్లమవ్వబోతుంది.

### అన్ని ఏరియాలలో నజర్...

సంస్థను ఎంతోకాలంగా పట్టిపీడిస్తున్న పైరవి మూటల భరతం పట్టేందుకు సంస్థ సీఎండి కంకణం కట్టుకున్నారు. అడ్డగోలుగా కార్మికులను దోచుకుంటున్న వారు ఎంతటి వ్యక్తులైన వదలబోమని ఇప్పటికే పలు సందర్భాల్లో ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ సహాయంతో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఏసిబి దాడులను పగడ్బందీగా నిర్వహిస్తున్నారు. అయితే ఎంతోకాలంగా కార్పొరేట్ పరిధిలోనే ఉన్న అక్రమార్కులపై ఈ దాడులు నిర్వహిస్తున్న.. ప్రస్తుతం యాజమాన్యం రూటు మార్చినట్టు తెలుస్తోంది. సంస్థ వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి కొందరి వ్యక్తుల ద్వారా లోతైన సమాచారాన్ని సేకరిస్తున్నట్టు వినికిడి. అనుమానాస్పద వ్యక్తుల పైన పూర్తిస్థాయిలో నిఘా ఉంచి వారి నడవడికపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా సంబంధీకులకు తెలిపినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇందులో ప్రధానంగా కార్పొరేట్ లోని సెంట్రల్, మెయిన్ వర్క్ షాప్, ఎస్ అండ్ పిసి, ప్రధాన ఆసుపత్రి అవినీతికి అడ్డాగా మారాయని యాజమాన్యం బలంగా విశ్వసిస్తోంది. దాంతో ఇక్కడి ఉద్యోగుల నడవడికలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది.

### సంబంధిత అధికారుల పైన..

డిప్యూటేషన్స్, మెడికల్ బోర్డు, బదిలీలు, కొత్త ఉద్యోగాలు (కాంట్రాక్ట్ ఉద్యోగాలతో సహా) ఈ అంశాలన్నీ కూడా.. పర్సనల్, వైద్య, సివిల్ విభాగానికి సంబంధించినవి. అయితే వీటి సంబంధిత శాఖ అధికారుల పైన కూడా యాజమాన్యం పూర్తి స్థాయిలో నజర్ ఉంచినట్టు తెలుస్తోంది. ఆయా సంబంధిత బదిలీలు, మెడికల్ బోర్డు, కొత్త ఉద్యోగాల పైన వీళ్ళ ప్రమేయం ఎంతవరకు అన్నది పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తోంది. బయట పైరవికారులుగా వ్యవహరిస్తున్న వ్యక్తులతో ఈ అధికారులకు ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. అందుకు సంబంధించిన లోతైన ఆధారాలు సమకూర్చుకునేందుకు కూడా కావాల్సిన పద్ధతిలో సమాచారాన్ని సేకరిస్తున్నారు. అనుమానస్పదంగా వ్యవహరిస్తున్న అధికారుల బ్యాంకు లావాదేవీలు తదితర అంశాలపై ప్రత్యేకంగా ఉంచినట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఈ అంశంలో కార్పొరేట్ నుండి కొందరు అధికారులను విజిలెన్స్ విభాగం తమ పద్ధతిలో విచారణ జరిపినట్టు సమాచారం. ఇలాంటి ఆరోపణలతో ఓ అధికారిని బదిలీ చేయగా, మరో ఇద్దరు అధికారుల సెల్ ఫోన్ తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపినట్టు వినికిడి. అయితే ఈ విషయాన్ని కార్పొరేట్ కే పరిమితం చేయకుండా సంస్థ వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలోని అధికారులపై ప్రత్యేక నిఘా ఉంచి ఈ పైరవీభూతాన్ని రూపుమాపేందుకు సింగరేణి యాజమాన్యం కార్యాచరణ చేపట్టినట్టు తెలుస్తోంది. వాస్తవంగా సంస్థలో పని చేస్తున్న నిర్దోష కార్మికులు కొన్ని అవసరాల కోసం తగిన విధంగా అధికారులతో సంప్రదించాల్సిన సందర్భాలలో, ఈ ముఠా వారు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ అడ్డదారిలో డబ్బులు గుట్టలుగా వసూలు చేస్తున్నారని సమాచారం. ఇది తెలిసిన యాజమాన్యం, తాజాగా కొన్ని కీలక మార్గదర్శకాలను సైతం జారీ చేయడమే కాకుండా, అనుమానాస్పద కార్యకలాపాలను కొనసాగిస్తున్నా అధికారుల పట్ల తగిన చర్యలు తీసుకుంటుంది. అయితే ఇందులో సంస్థ ఉద్యోగులే కాకుండా బయటి వ్యక్తులు కూడా ఈ పైరవిదందా లో కీలకంగా వ్యవహరిస్తున్నట్టు ప్రజాజ్యోతి పరిశీలనలో తేలింది. సింగరేణి నుండి పైరవీ భూతాన్ని వదిలించేందుకు యాజమాన్యం చేస్తున్న కృషికి తోడుగా సంస్థ వ్యాప్తంగా మా ప్రతినిధులు పర్యటించారు. అయితే ఈ పైరవీ ముఠాను పూర్తిస్థాయిలో పెకిలించాలంటే సింగరేణి యాజమాన్యం మరింతగా శ్రమించాల్సి ఉంటుందని మా ఇన్వెస్టిగేషన్ లో తేలింది.

# క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవాలి

- బాధితులకు పౌష్టికాహారం పంపిణీ
- క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి







**టేకులపల్లి,మే23,ప్రజాజ్యోతి:** మండలం లోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునా గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ,అక్షయపాత్ర కార్యక్రమం ద్వారా పంపించిన న్యూట్రిషనల్ కిట్లను స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ చే 40 మంది క్షయ వ్యాధి బాధిత మందులు వాడుతున్న రోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం అనగా మాంసాహారం,చికెన్ చేపలు గుడ్లు పన్నీరు పాలు,పాల పదార్థాలు చిక్కుడు జాతి ఉత్పత్తులు డ్రై ఫ్రూట్స్ మొదలగునవి అధికంగా తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి ద్వారా క్షీణించిన ఊపిరితిత్తుల కణజాలం త్వరగా అభివృద్ధి చెంది వ్యాధిగ్రస్తుడు చాలా త్వరగా కోలుకుంటాడని మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడం వల్ల పేదరికం ఎక్కువ కాబట్టి ఈ సమస్యను గుర్తించిన గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ పెద్ద మనసుతో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని వీరిలాగే సమాజంలోని పారిశ్రామిక వేత్తలు ధనవంతులు స్వచ్ఛంద సంస్థలు కూడా క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయంగా మంచి పోషకాహారం స్వచ్ఛందంగా అందజేసి క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి సహకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్న 2025 సంవత్సరం కల్లా క్షయ వ్యాధి అంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి శంకర్, సూపర్వైజర్ నాగు, బండి వెంకటేశ్వర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము

- శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)



**పాల్వంచ(రూరల), మే 23, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండలంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది.ముందుగా మేళ తాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు,పసుపు, కుంకుమ,గాజులు,హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం వంచ హారతులు, నివేదన,నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.



**దేవస్థానంలో ప్లాస్టిక్ నిషేధంపై షాపుల వారికి నోటీసులు**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు షాపులలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు దేవస్థానమునకు సంబంధించిన షాపుల వారికి నోటీసులు ఇవ్వడం జరిగినది. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయవలసినదిగా తెలియచేసినారు.

## ఫెర్టిలైజర్ షాప్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి,మే23,ప్రజాజ్యోతి:** మండలంలోని బేతంపూడి గ్రామంలో వేములపల్లి సమ్మయ్య నూతన ఫెర్టిలైజర్ షాప్ ను శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, రాంబాబు , నరసింహారావు,శివాజీ,అనిల్,రాము, మహేష్ , లింగయ్య,వెంకన్న ,దొండ నరసింహారావు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో హెచ్సీఏ సమ్మర్ క్రికెట్ క్యాంప్ ప్రారంభం




**భద్రాచలం, మే 23(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలో కోచ్ సుబ్బు పర్యవేక్షణలో ఉచిత క్రికెట్ వేసవి శిక్షణా శిబిరం నిర్వహించగా ఈ శిబిరాన్ని పట్టణ సీఐ మడిపల్లి నాగరాజు శుక్రవారం లాంఛనంగా – ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ క్రీడలో క్రీడాకారులు తర్ఫీదు పొంది ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్సై స్వప్న, పప్పు ప్రసాద్, న్యాయవాది పాయం రవివర్మ, చందు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , మే 23(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారికి శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణకవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా డాక్టర్ పాల్ రాజ్ వర్ధంతి వేడుకలు



**భద్రాచలం టౌన్,మే 23(ప్రజాజ్యోతి) :** వేమూరు మాజీ శాసనసభ్యులు, పాల్రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ పాల్రాజ్ వర్ధంతి వేడుకలు స్థానిక సెయింట్ పాల్స్ చర్చి నందు ఘనంగా నిర్వహించారు. తొలుతగా ఆయన స్థాపించిన గుడ్ సమారిటన్ ఎవలాంజెలికల్ లూథరన్ సంఘం సభ్యులు ఆయన సమాధి వద్ద పూలతో అలంకరించి క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సంఘ ప్రార్థన మందిరంలో సంఘ అధ్యక్షులు రెవరెండ్ రాధ మంజరి అధ్యక్షతన సంస్మరణ కార్యక్రమం నిర్వించారు. ఈ కార్యక్రమంలో సంఘ పరిపాలన అధికారి అబ్రహం, పాల్రాజ్ విద్య సంస్థల చైర్మన్, పాల్రాజ్ కుమారుడు సోమరౌతు శ్రీనివాసరావు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సాంకేతిక విద్య అందించిన వ్యక్తి అని అన్నారు. మన్యంలో యేసు ప్రభువు వాక్యాన్ని నలుమూలల వ్యాప్తి చేయడంలో ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన నిర్దేశించిన దారిలో నడవడమే ఆయనకు నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో తిమోతి, రమేష్,జోసెఫ్, రమేష్, పాస్టర్లు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ బీఆర్క్ విభాగంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని ప్రభంజనం

**భద్రాచలం టౌన్,మే 23(ప్రజాజ్యోతి):** ఇంటర్ ఫలితాల్లో సంచలన మార్కులతో పాటు ఎంసెట్ ఫలితాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్తమ ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు హవా జేఈఈ మెయిన్స్లో కూడా కొనసాగిన విషయం తెలిసిందే. శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బీఆర్క్ ఫలితాల్లో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్బాబు శ్రీభాగ్యను అభినందించి మాట్లాడారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 993 మార్కులు సాధించచచచచ చచచచ ఎంసెట్ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు. జేఈఈ మెయిన్స్ ఫలితాలు సైతం అత్యుత్తమ పర్సంటేజీ లిటిల్ ఫ్లవర్స్కే సొంతమని స్పష్టం చేశారు. జేఈఈ మెయిన్స్ బీఆర్క్ విభాగం సైతం 513 ర్యాంకు సాధించి పరీక్ష ఏదైనా ఉత్తమ ఫలితం మాత్రం లిటిల్ ఫ్లవర్స్కే సొంతమని నిరూపించారని కొనియాడారు. ఈ సందర్భంగా ముత్యాల శ్రీభాగ్యకు జ్ఞాపికను అందించి తండ్రి రాంబాబును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేచే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**భద్రాచలం, మే 23(ప్రజాజ్యోతి):** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్ల, వెంకటాపురం మండలాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శుక్రవారం పంపిణీ చేశారు. చర్ల, వెంకటాపురం మండలాలకు చెందిన బాధితులు వివిధ ఆసుపత్రుల్లో అనారోగ్యంతో చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవడంతో వారికి మంజూరైన చెక్కులను ఆయన స్వయంగా లబ్దిదారులకు అందజేశారు. చర్ల మండలానికి చెందిన ఇర్పా ఆదిలక్ష్మికి రూ.36వేలు, వెంకటాపురం మండలానికి చెందిన బొగత సమత రూ.34వేలు, సీహెచ్. లక్ష్మినర్సుకు రూ.17,500, కొర్సా నందిని రూ.15వేలు, కె.సుదన్యకు రూ.15వేలు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాల అధికారులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పాఠశాల, కళాశాలల బస్సుల ఫిట్ నెస్ పై అవగాహన



**భద్రాచలం, మే 23(ప్రజాజ్యోతి) :** భద్రాచలం పట్టణంలోని మారుతి పారా మెడికల్ కళాశాలలో వేసవిసెలవులు ముగిసి మళ్లీ పాఠశాలలు, కళాశాలలు ప్రారంభంకానున్న నేపథ్యంలో విద్యాసంస్థల యాజమాన్యాలతో ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల యాజమాన్యాలకు సంబంధించిన పాఠశాలల, కళాశాలల బస్సులు ఫిట్నెస్ ఉండాలని, అన్నిపత్రాలు కలిగి ఉండాలని, బస్సుల్లో ప్రాథమిక చికిత్స నిమిత్తం ఫస్ట్ఇయిడ్ బాక్సులు అందుబాటులో ఉంచాలని, వాహనాలు ఫిట్నెస్ సరిగా లేకపోయినా యాజమాన్యాలపై తగినచర్యలు తీసుకుంటామన్నారు. బస్సుల డ్రైవర్లు, క్లీనర్లు జాగ్రత్తలు పాటించకపోతే వారిపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫిటె నెస్, ఇతర జాగ్రత్తలు పాటించని బస్సులను సీజ్ కూడా చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి కళాశాల నిర్వాహకులు ఎస్ఎల్ కాం తారావు, ప్రగతి స్కూల్, బ్రిలియంట్ పాఠశాల నిర్వాహకులతో పాటు పట్ట ణంలోని ఆయా పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులు, బస్సుల డ్రైవర్లు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయ పునఃనిర్మాణానికి 'పాకాల' ఆర్థికసాయం



**భద్రాచలం టౌన్,మే 23(ప్రజాజ్యోతి) :**భద్రాచలం పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ రూ.1,0,1116 విరాళాన్ని ఆలయకమిటీకి శుక్రవారం అందజేశారు. ఆలయకమిటీ సభ్యులు ఈ సందర్భంగా పాకాల దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు పాకాల దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొనాలి

- నూతన ఎమ్మెల్సీ దయాకర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం
- మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రభాకర్



**ఆళ్ళపల్లి. మే23. ప్రజాజ్యోతి** :మే 25 ఆదివారం పుణ్యక్షేత్రం భద్రా చలంలో కేకే ఫంక్షన్ హాల్లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సమావేశానికి ముఖ్య అతిథులు, వక్తలుగా తెలం గాణ రాష్ట్ర జాతీయ మాల మహానా డు వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొననున్న ట్లు, మాల మహానాడు భద్రాద్రి జిల్లా కార్యదర్శి పరమ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, మహి ళా అధ్యక్షురాలు బోడ దివ్య, కార్యదర్శి మద్దేటి జయల సూచనల మేరకు భద్రా చలం కేకే ఫంక్షన్ (ఏసి) హాల్లోని జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే క్రమంలో దేశ వ్యాప్తంగా రా జ్యాంగం, క్రైస్తవులు, ముస్లింల వర్గాలపై జరుగుతున్న అఘా యిత్యాలు అసమానతల పట్ల అవగాహన పెంచుకునేందుకు ఎమ్మెల్సీ, డాక్ట ర్ దయా కర్ ఆధ్వర్యంలో ఆర్టికల్ 14,15, 17,19,25,26 చట్టాలపై ప్రత్యేక అవగా హన కల్పించనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని హరిజన గిరిజన వెనుకబడిన మైనార్టీ వర్గాల ప్రజలం దరూ రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు





- యూరియా విరివిగా వాడొద్దు

**టేకులపల్లి,మే23,ప్రజాజ్యోతి:** కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ లక్ష్మి నారాయణమ్మ, ఏ డి ఏ లాల్చంద్ ఆధ్వర్యంలో శుక్రవారం కోయగూడెం లో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. జరిగింది. లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ వానాకాలం పంటలసాగుకు ముందుగా పచ్చిరొట్ట పంటలైన జనుము, జీలుగ, పిల్లిపెసర, పెసర లాంటి పంటలను సాగు చేసి పంట పుష్పించే దశకు చేరిన తర్వాత భూమిలో కలియదున్నడం ద్వారా తర్వాత చేయబోయే పంటలలో 30శాతం వరకు నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. తద్వారా యూరియాను వాడకాన్ని తగ్గించిన ట్లవుతుందని వారు తెలిపారు.లాల్చంద్ మాట్లా డుతూ రైతులు అధిక ఆదాయాన్నిచ్చే పంటలైన అయిలాపామ్, మునగ, వెదురు లాంటి పంటలను పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్ర వేత్త శివ,మండల వ్యవసాయ అధికా రిణి అన్నపూర్ణ, ఉద్యాన అధికారిణి స్రవంతి, విస్తరణ అధికారిణి శ్రావణి, వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేట విద్యార్థులు 86 మంది రైతు సోదర సోదరిమణులు పాల్గొన్నారు.

## కాలేజ్ రోడ్ నిర్మాణం చేపట్టాలి



**చర్ల, మే23, ప్రజాజ్యోతి:** బస్టాండ్ ఎదురుగా కాలేజ్ రోడ్డు నిర్మాణం చేయాలని బిఆర్ఎస్ పార్టీ చర్ల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ భద్రాచలం ఎంఎల్ఏ చర్ల మండల అభివృద్ధి కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చర్ల మండలం ప్రజల ప్రధాన సమస్యలైన డిగ్రీ, ఐటిఐ కాలేజీల నిర్మాణం, ఫైర్ స్టేషన్, అదేవిధంగా మండల ప్రజల జీవనాడి వద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి ప్రధాన సమస్యలను పరిష్కారించాలని అన్నారు. చర్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటివరకు ఏమీ చేయలేదని ఇప్పటికైనా మండల ప్రజల ప్రధాన సమస్యలలో ఒకటైన కాలేజీ రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్, మాజీ అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ కోదండరామయ్య, మండల నాయకులు, యూత్ నాయకులు, సూర్యనారాయణ రాజు, సయ్యద్ అజీజ్, దినసరపు భాస్కర్ రెడ్డి, ఎర్ర రామదాసు, పంజా రాజు, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, మహిళా విభాగం అధ్యక్షురాలు చింతల త్రివేణి, బీసీ సెల్ అధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి కేప గణేష్, ఎస్టి సెల్ కార్యదర్శి కారం కన్నారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కంబత్తిని రాము, యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, టౌన్ కార్యదర్శి కిషోర్, మండల యూత్ నాయకులు ఎన్నమూరి సృజన్, ముత్తవరపు ఫణికుమార్, ఆలం బ్రహ్మనాయుడు, సాంబ, సంతపురి సతీష్, కొంగురి సోమరాజు, సిద్ది రాజు, తడికెల బుల్లెబాయి, కుక్కుడపు సాయి, మెడబట్టిన గోవర్ధన్, కోటి శ్రీకాంత్, పాగా రాంప్రసాద్, సిద్ది సంతోష్, పాగా కిషోర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత





**ఇల్లందు, మే 23, ప్రజాజ్యోతి:**రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా శుక్రవారం ఇల్లందు బారు సరఫరాల శాఖ డిటి యాకుబ్ పాషా, ఇల్లందు, కొమరారం పోలీసుల సహకారంతో 65 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. పౌరసరఫరాల శాఖ డిటి తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం 1:35 గంటల సమయంలో కొమరారం పోలీసులతో కలిసి వాహనంలో తరలిస్తున్న 72 బస్తాలలోని 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉదయం 7 గంటలసమయంలో ఇల్లందు పోలీసులతో కలిసి 60బస్తాలలో అక్రమంగా రవాణా చేస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందేనా...?

- నిజమైన అర్హులకు మొదటి దఫాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
- గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లిస్టు న్యాయబద్ధంగా లేదు
- గ్రామ కమిటీలు సిఫారసు చేసిన లిస్టుని రీ ఎంక్వయిరీ జరపాలి
- నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మొదటి దఫాలో మంజూరు చేయకపోతే ఉద్యమం తప్పదు
- బిఎస్పి చర్ల మండల అధ్యక్షుడు కొండా చరణ్



**చర్ల, మే23, ప్రజాజ్యోతి:** ఇందిరమ్మ ఇళ్ల నియామకంలో గ్రామ కమిటీలు ఇచ్చిన లిస్టు నిజమైన నిరుపేదలకు అన్యాయం చేసే విధంగా ఉందని, చర్ల మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కొండా చరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్పి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చర్ల మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మూడో దఫాలో కేటాయించవలసిన వ్యక్తులకు మొదటి దశలోనే కేటాయించడం సరైంది కాదని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా పేదలకు అన్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు గుర్తించాలని కోరారు. తక్షణమే రాజకీయాలకతీతంగా నిరుపేదలను గుర్తించి న్యాయం చేయాలని తెలియజేశారు. లేకుంటే బీఎస్పీ ఆధ్వర్యంలో అర్హులైన వారిని గుర్తించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్, పార్టీ కోశాధికారి పంబి కుమారి, పార్టీ మండల ఈసీ మెంబర్స్ ఏకుల వెంకటేశ్వర్లు, గుర్రాల విజయ్ కుమార్, ఉప్పరిగూడెం సెక్టార్ అధ్యక్షులు రాజు, కుదునూరు సెక్టార్ అధ్యక్షులు వర్షిక త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# 'స్క్రీన్ అడిక్షన్' తో ప్రమాదం





**భద్రాచలం, మే 23, ప్రజాజ్యోతి:** చదువుకుంటూ, ఆడుకుంటూ హాయిగా గడపాల్సిన బాల్యం నేడు టీవీలు, సెల్ ఫోన్ లు, ఇతర డిజిటల్ మాధ్యమాలకు బానిసగా మారుతోంది. నిద్ర, ఆహారం కూడా మరిచిపోయి డిజిటల్ ప్రపంచంలో మునిగితేలుతున్న చిన్నారుల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతోంది. ఇటీవల జరిగిన అధ్యయనాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

## ఆందోళనకరమైన వాస్తవాలు...

కరోనా మహమ్మారి తర్వాత డిజిటల్ మాధ్యమాల వినియోగం చిన్నారులలో గణనీయంగా పెరిగినట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దేశంలోని ఎక్కువ శాతం మంది చిన్నారులు రోజుకు రెండు నుండి ఆరు గంటల పాటు టీవీలు, ఫోన్ లు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. అంతకుముందు కంటే కరోనా సమయంలోనే చిన్నారులు డిజిటల్ మాధ్యమాలకు ఎక్కువగా అలవాటు పడ్డారని ఈ అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. మారుతున్న కాలంతో పాటు ఇంటర్నెట్, ఆధునిక సాంకేతికత సులభంగా అందుబాటులోకి రావడం దీనికి ప్రధాన కారణం.

## స్క్రీన్ అడిక్షన్' అంటే ఏమిటి ?...

డిజిటల్ మాధ్యమాలకు బానిసలవడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని విపరీతంగా వాడుతూ దానిపై ఆధారపడడాన్నే స్క్రీన్ అడిక్షన్ అంటారు. ఇది ఒక వ్యసనం లాంటిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ లు, ట్యాబ్లెట్ లు, కంప్యూటర్ లు, టీవీలు దీనికి ప్రధాన సాధనాలు. రోజువారీ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నప్పటికీ ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. ముఖ్యంగా పని ప్రదేశంలో, విద్యాసంస్థలలో వీటి అవసరం ఎక్కువైనప్పటికీ, సామాజిక సంబంధాలను పెంచుకోవడానికి కూడా వీటిపైనే ఆధారపడుతున్నారు.

## పసిబిడ్డల్లోనూ పెరుగుతున్న వ్యసనం...

దేశంలో 52 శాతం మంది చిన్నారులు రోజుకు రెండు గంటలకు పైగా డిజిటల్ మాధ్యమాలకు బానిసలవుతున్నారని ఓ ఆన్ లైన్ సర్వేలో తేలింది. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, 15–18 నెలల వయసున్న పిల్లలలో సైతం 88 శాతం మంది రోజుకు గంటకు పైగా స్క్రీన్ ఆధారిత మీడియాకు అలవాటు పడుతున్నారు. సంవత్సరంన్నర వయసు కూడా రాకముందే ఇలా డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడడం వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా మయోపియా (దూరపు వస్తువులను స్పష్టంగా చూడలేకపోవడం), నిద్రలేమి వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలాంటి పిల్లలలో ఎదుగుదల కూడా ఆలస్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

## తీవ్రమైన అనర్థాలు...

యువతలో 14–25 శాతం మంది తమ స్మార్ట్ ఫోన్ పై మూడు గంటల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారు. దీంతో వారు శారీరక శ్రమకు దూరమవుతూ మానసిక ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ఆందోళన, నిరాశ వంటి సమస్యలకు గురవుతున్నారు. సహస్త్ర ఆసుపత్రికి చెందిన పిల్లల నిపుణురాలు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఎక్కువ సేపు తెరను చూస్తూ గడిపే చిన్న పిల్లలకు మాటలు రావడం ఆలస్యం అవుతుందని, వారిలో జ్ఞాపకశక్తి తక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రవర్తనలోనూ మార్పులు వచ్చి, సామాజిక నైపుణ్యాలు అలవడడంలో జాప్యం జరుగుతుందని అయన వివరించారు.

## తల్లిదండ్రుల బాధ్యత - తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

పిల్లలు ఎక్కువ సమయం డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. చిన్నారులను వేరే వ్యాపకాల వైపు మళ్లిస్తే అనేక సమస్యలు దూరమవుతాయి. ఈ విషయంలో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది:రెండు సంవత్సరాలలోపు వయసున్న పిల్లలను స్క్రీన్ కు దూరం చేయాలి. బంధువులకు అప్పుడప్పుడూ వీడియో కాల్స్ చేసి చూపించవచ్చు.2–5 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలు రోజుకు గంటకు మించి ఏ విధమైన తెర వైపు చూడకూడదు. కొంచెం పెద్ద వయసున్న పిల్లలు, యువత ఇతర కార్యకలాపాలతో స్క్రీన్ సమయాన్ని సమన్వయం చేసుకోవాలి. అంటే ఓ గంట పాటు ఆటలు ఆడాలి, తగినంత సమయం నిద్రపోవాలి, స్కూల్ వర్క్ చేసుకోవాలి, భోజనానికి, ఇతర హాబీలకు, కుటుంబంతో గడపడానికి సమయాన్ని కేటాయించాలి. భోజనం చేసేటప్పుడు టీవీ, ఫోన్ ఉపయోగించకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రీడలు, కళలు వంటి వాటిపై ఆసక్తి కలిగించాలి. మానవ సంబంధాలు పెంచుకునేలా ప్రోత్సహించాలి. ఫోన్, టీవీ చూస్తుంటే మధ్యలో కొంత విరామం ఇచ్చేలా చూడాలి.ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా పిల్లలను స్క్రీన్ అడిక్షన్ నుండి రక్షించి, వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడవచ్చు.